




# జర్నలిస్ట్ వార్త

RNI NO:Title-Code:-TELTEL02102

అనుక్షణం ప్రజల పక్షం... తెలుగు దిన పత్రిక



WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103



ప్రచురణ: , తెలంగాణ | సంపుటి : 01 | సంచిక : 308 శనివారం 07 డిసెంబర్ 2024 | పేజీలు : 4 | వెల రూ. 5.00

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


## అంబేద్కర్‌కు నివాళి అర్పిస్తే.. నిర్బంధామా.?




## డాలర్‌కు ప్రత్యామ్నాయం లేదు




- డాలర్ స్థానంలో వేరే కరెన్సీని ఉపయోగించే దేశాలపై పన్నులు
-డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన

# అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ ఏర్పాటు





- తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో పూర్తి స్వేచ్ఛ
- పోలీసులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా కాంగ్రెస్ పాలన
- సైబర్ నేరాలను అరికట్టడంలో ప్రభుత్వ సహకారం
- పైరవీలు లేకుండా పోలీస్ శాఖలో బదిలీల, పదోన్నతులు
- ప్రజా పాలన విజయోత్సవాలలో సిఎం రేవంత్ రెడ్డి
- హెూం శాఖ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు
- పోలీస్ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు
- రాష్ట్రంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ దళం జ
- 2 వేల మంది సిబ్బందితో ఎస్‌డీఆర్ఎఫ్
- సిబ్బందికి శిక్షణ ఇప్పించిన ప్రభుత్వం
- ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, జర్నలిస్ట్ వార్త

ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా తెలంగాణ పోలీసుల ధైర్య సాహసాలు కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శించారు. ఇందుకు వేదికగా మారింది హైదరాబాద్ లోని హెచ్ఎండీఏ గ్రౌండ్. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాలను నిర్వహిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ సందర్భంగా హెచ్ఎండీఏ గ్రౌండ్స్ లో హెూం శాఖ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా పలు స్టాల్స్ లను ఏర్పాటు చేయగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు, అధికారులు వాటిని పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడుతూ.. మహనీయులు అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ ఏర్పడిందని, తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో స్వేచ్ఛను ఇచ్చిందన్నారు. ఇప్పటికే తాము ఆరు గ్యారెంటీలను ప్రవేశపెట్టామని, అదే రీతిలో ఏడో గ్యారంటీగా స్వేచ్ఛను అందించమని సీఎం అన్నారు. పోలీసులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా కాంగ్రెస్ పాలన ఏడాది పూర్తి చేసుకుందని తెలిపారు. సైబర్ నేరాలను అరికట్టడంలో ప్రభుత్వం అన్ని విధాలా పోలీసులకు సహకరిస్తుందన్నారు. అలాగే గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగాన్ని తెలంగాణ పోలీసులు పూర్తి స్థాయిలో అడ్డుకుంటున్నారని, మరింత స్పీడ్ పెంచాల్సిన ఆవశ్యకత పోలీసులపై ఉందన్నారు. ఎలాంటి పైరవీలు లేకుండా పోలీస్ శాఖలో బదిలీల, పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేసినట్లు సీఎం పునరుద్ఘాటించారు. హైదరాబాద్ అంటేనే డ్రగ్స్ విక్రయాలు నిర్వహించేందుకు భయపడే రీతిలో పోలీసులు విధులు నిర్వర్తించాలని సీఎం సూచించారు. అలాగే విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన

- మిగతా 2లో పేజిలో

# వాహనాల క్రమబద్ధీకరణకు స్క్రాప్ పాలసీ

- 15 సంవత్సరాలు దాటిన వాహనాలకు సరికొత్త పాలసీ
- వాయు కాలుష్యం వెదజల్లే వాహనాలపై దృష్టి
- డీజిల్ వాహనాలపై ఆంక్షలు విధించేందుకు రంగం సిద్ధం
- డీజిల్ బస్సులను ఔటర్ రింగ్ రోడ్డు అవతల నడిపేలా చర్యలు
- ఎలక్ట్రిక్ ఆటోలకు మాత్రమే సిటీలో పర్మిషన్



హైదరాబాద్, జర్నలిస్ట్ వార్త

: ఇప్పటికే మహాలక్ష్మీ ఉచిత బస్సు పథకంతో ఇబ్బంది పడుతున్న ఆటోలకు ఇది మరో షాకింగ్ న్యూస్..! ఢిల్లీలో పెరిగిపోతున్న వాయు కాలుష్యా దన్ని దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ప్రభుత్వ అలర్ట్ అయింది. వాయు కాలుష్యం ఎక్కువగా వెదజల్లే వాహనాల క్రమబద్ధీకరణకు కొత్త పాలసీని అమలు చేయాలని నిర్ణయించింది తెలంగాణ ప్రభుత్వం. అందులో భాగంగా 15 సంవత్సరాలు దాటిన వాహనాలకు సరికొత్త స్క్రాప్ పాలసీని తీసుకొచ్చింది. అంతేకాకుండా డీజిల్ వాహనాలను నగర శివారు ప్రాంతాలకే పరిమితం చేయాలని భావిస్తోంది. కాలుష్యం ఎక్కువ గా పెరిగిపోతుడడంతో హైదరా బాద్ మహానగరంలో డీజిల్ వాహ నాలపై ఆంక్షలు విధించేందుకు సిద్ధమ వుతోంది రాష్ట్ర ప్రభుత్వం. అందులో భాగంగా హైదరాబాద్‌లో నడుస్తున్న ఆర్టీసీ బస్సుల్లో 90%

మిగతా 2లో

## తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్..

### నేటి నుంచే సిఎం కప్ - 2024 ప్రారంభం

హైదరాబాద్, జర్నలిస్ట్ వార్త

తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు సి.ఎం. కప్ – 2024 రాష్ట్రములో నిర్వహిస్తున్నామని నిజామాబాద్ జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి జే. ముత్తన్న తెలిపారు. ఈ క్రీడల్లో పాల్గొనేవారు వెబ్ పోర్టల్ నందు తప్పక తమ పేర్లు, ఇతర వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన క్రీడాకారులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ నిర్వహిస్తున్న సి.ఎం. కప్ – 2024 లో భాగంగా నిజామాబాద్ జిల్లా గ్రామస్థాయి పోటీలు డిసెంబర్ 7 నుంచి 8వ తేదీలో రెండు రోజుల పాటు జరుపుతారు. గ్రామ పంచాయతీస్థాయి క్రీడలు, 1. అథ్లెటిక్స్,




2. ఫుట్బాల్, 3. కబడ్డీ, 4. కోకో, 5. వాలీబాల్, 6. యోగా విభాగాల


- మిగతా 2లో పేజిలో

## రేషన్ బియ్యం అక్రమ తరలింపుపై ఉక్కుపాదం

### దోషుల్ని పట్టుకునేందుకు ఏపీలో సిట్ ఏర్పాటు

అమరావతి,జర్నలిస్ట్ వార్త

ఆంధ్రప్రదేశ్ లో రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు కూటమి ప్రభుత్వం ఇప్పటికే పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. ఈ వ్యవహారంలో ఇప్పటి వరకు మొత్తం 13ఎఫ్ఐఆర్‌లు నమోదవగా..వాటిపై లోతుగా దర్యాప్తు చేసి ఈ రేషన్ అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిని బయట కు లాగేందుకు ప్రత్యేక శ్రద్ధచూపుతోంది .ఇందులో భాగంగానే రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ప్రత్యేకమైన సిట్ ను ఏర్పాటు చేసింది. ఆరుగురు పోలీసు ఉన్నతాధికారులతో ఏర్పాటైన ఈ సిట్‌కు చీఫ్‌గా వినీత్ బ్రిజ్ లాల్‌ని నియమించింది.



సిట్ బృందంలో ఇద్దరు ఐపీఎస్‌లు, నలుగురు డీఎస్పీలు ఉంటారు. ఇప్పటి వరకు నమోదైన ఎఫఐఆర్‌లపై లోతుగా దర్యాప్తు చేసి 15రోజులకు ఒకసారి ప్రభుత్వానికి సిట్

- మిగతా 2లో పేజిలో

## తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్..

కింద నిర్వహిస్తారు. విజేతలను మండల స్థాయికి పంపడం జరుగుతుందన్నారు. మండల స్థాయి, నిజామాబాద్ మున్సిపాలిటీ స్థాయిలో డిసెంబర్ 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు (03 రోజులు) నిర్వహిస్తారు. జిల్లాస్థాయి పోటీలు డిసెంబర్ 16 నుంచి 21 వరకు ఆరు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలు డిసెంబర్ 27 నుంచి జనవరి 2 వరకు ఏడు రోజుల పాటు హైదరాబాద్‌లో జరిగే క్రీడలకు పంపనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న క్రీడాకారులు వారికి ఆసక్తి ఉన్న క్రీడలో పాల్గొనేందుకు అనే వెబ్ పోర్టల్ నందు క్రీడాకారులు వయస్సు ధ్రువీకరణ పత్రం, పదో తరగతి మెమో, ఆధార్ కార్డు తప్పనిసరిగా వెబ్ పోర్టల్లో అప్లోడ్ చేసుకోవాలని నిజామాబాద్ జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి జే. ముత్తన్న తెలిపారు. ఇతర వివరాలకు 97011 77144, 98667 70889, 78159 57048 ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించాగలరు.

## వడ్డీ రేట్లు యధాతథం..

న్యూఢిల్లీ, డిసెంబర్ 6 దేశ ఆర్థిక వృద్ధి రేటు మందగించిన నేపథ్యంలో ద్రవ్య విధాన కమిటీ సమావేశంలో ఆర్‌బీఐ కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్‌బీఐ నగదు నిల్వల నిష్పత్తిని 4.50 శాతం నుంచి 4 శాతానికి తగ్గించింది. ఈ నిర్ణయం బ్యాంకింగ్ వ్యవస్థలో లిక్విడిటీని పెంచడంలో సహాయపడుతుందని, తద్వారా బ్యాంకులు వృద్ధిని వేగవంతం చేయడానికి మరింత ఎక్కువ రుణాలను పంపిణీ చేయగలవని భావిస్తున్నారు. ఆర్‌బీఐ తీసుకున్న ఈ నిర్ణయం రూ.1.16 లక్షల కోట్ల నగదును పెంచడంలో దోహదపడుతుంది. సెంట్రల్ బ్యాంక్ తన పాలసీ రేటులో అంటే రెపో రేటులో ఎలాంటి మార్పు చేయలేదు. రెపో రేటు 6.50 శాతం వద్ద కొనసాగుతోందని, ఫిబ్రవరి 2023 నుండి రెపో రేటులో ఎటువంటి మార్పు లేదని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రకటించారు. వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పు చేయకపోవడం వరుసగా ఇది 11వసారి. 2023 ఫిబ్రవరి నుంచి కేంద్ర బ్యాంకు ఈ రేటును ఇలాగే కొనసాగిస్తూ వస్తోంది. క్యాష్ రిజర్వ్ రేషియోలో 50 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్లు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రకటించారు 4.50 శాతం నుండి 4 శాతానికి తగ్గించారు. నగదు నిల్వల నిష్పత్తి తగ్గింపును రెండు దశల్లో అమలు చేయనున్నారు. దీంతో బ్యాంకింగ్ వ్యవస్థలోకి రూ.1.16 లక్షల కోట్ల అదనపు నగదు అందుబాటులోకి వస్తుంది. ఆర్‌బీఐ మానిటరీ పాలసీ కమిటీ మూడు రోజుల సమావేశం డిసెంబర్ 4న ప్రారంభం కాగా, ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను శుక్రవారం(డిసెంబర్ 6) ప్రకటించారు.


## డాలర్‌కు ప్రత్యామ్నాయం లేదు

న్యూఢిల్లీ, డిసెంబర్ 6 అంతర్జాతీయ వ్యాపారంలో డాలర్‌కు ప్రత్యామ్నాయం లేదని అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. డాలర్ స్థానంలో వేరే కరెన్సీని ఉపయోగించే దేశాలపై పన్నులు పెంచుతామని చెప్పారు. అమెరికాకు ఆ దేశాలు ఉత్పత్తి చేసే వస్తువులపై పన్నులు 100 శాతం పెంచుతామని స్పష్టం చేశారు. బ్రిక్స్ దేశాల ప్రయత్నాలను తాము ఎప్పటికప్పుడు గమనిస్తూనే ఉంటామని, డాలర్‌కు దూరంగా జరిగే దేశాలకు అమెరికా ఆర్థిక వ్యవస్థలో చోటుండదని హెచ్చరించారు. అమెరికాకు ఎగుమతుల విషయం మర్చిపోవాల్సి వస్తుందని వివరించారు. అక్టోబర్‌లో రష్యాలో జరిగిన బ్రిక్స్ దేశాల సదస్సులో అంతర్జాతీయ లావాదేవీలలో డాలర్‌కు బదులుగా స్థానిక కరెన్సీ వాడాలని నిర్ణయించాయి. దీనివల్ల స్థానిక కరెన్సీ బలోపేతం అవుతుందని అభిప్రాయపడ్డాయి. ఈ సమావేశంలో ఈజిప్ట్, ఇరాన్, యూఏఈ ఈ ప్రతిపాదనకు అంగీకారం తెలిపాయి. ఓ డిక్లరేషన్‌పై బ్రిక్స్ దేశాలు సంతకం చేశాయి. దీనిపై తాజాగా ట్రంప్ స్పందిస్తూ ఇండియా సహా బ్రిక్స్ దేశాలకు హెచ్చరికలు జారీ చేశారు.

## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం!

### తెలుగు రాష్ట్రాల్లో ప్రభావం చూపే అవకాశం

### పలు ప్రాంతాల్లో జోరు వానలకు అవకాశం



హైదరాబాద్, డిసెంబర్ 6 దక్షిణాదిన దడ పుట్టించిన ఫెంగల్ తుపాన్ తీరం దాటడంతో అంతా హమ్మయ్య అనుకున్నారు. ఫెంగల్ తుఫాను బలహీనపడి అల్పపడీనంగా మారి అరేబియా సముద్రంలోకి ప్రవేశించింది. దీంతో ఇప్పట్లో వానలు మళ్లీ రావులే అని జనాలు సంబరపడ్డారు. కానీ ఇంతలో వాతావరణ శాఖ మరో సంచలన వార్త అందించింది. తాజాగా బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనున్నట్టు వాతావారణ శాఖ వెల్లడించింది. ఈ మేరక శుక్రవారం వాతావరణ శాఖ ప్రకటన జారీ చేసింది. దీని ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాలో వాతావరణం మేఘావృతమై ఉంటుంది. కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురుస్తుందని తెలిపింది. డిసెంబర్ 6,7 తేదీల్లో ఏర్పడే ఆవర్తనం దక్షిణ దిశగా పయనించే అవకాశం ఉన్నట్టు పేర్కొంది. అది డిసెంబర్ 7 నాటికి అల్పపీడనంగా మారనున్నట్లు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ప్రకటించింది. అది వాయువ్య దిశగా పయనించి డిసెంబర్ 12 నాటికి తమిళనాడు-శ్రీలంక తీర రేఖకు చేరుకుంటుందని అంచనా. దీని ప్రభావంతో తమిళనాడులోని దక్షిణ కోస్తా జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. చెన్నైలోని కొన్ని ప్రాంతాలు, దాని శివారు ప్రాంతాల్లో శుక్రవారం ఉరుములు, మెరుపులతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని చెన్నై వాతావరణ శాఖ తెలిపింది. కాగా ఇప్పటికే ఫెంగల్ తుఫాను ప్రభావం నుంచి నెల్లూరు, తిరుపతి, రాయలసీమ జిల్లాలు, అటు తమిళనాడు కోలుకోక ముందే తాజాగా బంగాళాఖాతంలో మరో అల్పపీడనానికి అనువైన పరిస్థితులు నెలకొనడంతో రైతులు ఆందోళ చెందుతున్నారు. ఆరుగాలం పండించిన పంట ఎక్కడ నీటపాలవుతుందోనన్న భయంతో అందిన కాడికి అమ్మేసుకుంటున్నారు. ఇక ఏపీలో నేడు, రేపు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడనున్నాయి.

# అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ ఏర్పాటు

(మొదటి పేజి (తరువాయి)

కల్పించాల్సిన అవసరంఉందన్నారు. ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా కూడా పోలీస్ శాఖ కూడా తన వంతు భాద్యత వహించాలని సీఎం సూచించారు. ట్రాఫిక్ విధుల్లోకి ట్రాన్స్ జెండర్స్ ను తీసుకొని ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని, సమాజ నిర్లక్ష్యానికి గురైన వారి విధులను పోలీస్ శాఖ సద్వినియోగం చేసుకుంటుందని తెలిపారు. ఉగ్రవాదుల ముప్పు సమయంలో గ్రేహౌండ్స్ బలగాలు ప్రాణాలు అర్పిస్తే వారి కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సహకారం అందిస్తూ తోడ్పడుతుందన్నారు. తెలంగాణ హెూం గార్డ్స్ కి జీతాలు పెంచినట్లు సీఎం శుభవార్త చెప్పారు. ఎవరైనా హెూం గార్డ్స్ విధుల్లో ప్రాణాలు అర్పిస్తే, వారి కుటుంబాలకు రూ. 5 లక్షలు అందిస్తామన్నారు. అంతేకాకుండా వారికి హెల్త్ కార్డ్ లు కూడా అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, కొత్త సంవత్సరంలో నూతన ఆదేశాలు అమలవుతాయని సీఎం అన్నారు. పోలీస్ కుటుంబాల పిల్లల చదువుల కోసం యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ కూడా ఏర్పాటు చేస్తున్నామని, అందుకు 50 ఎకరాలలో స్కూల్ నిర్మించడం జరుగుతుందని, హెూం గార్డ్ నుండి డీజీపీ స్థాయి అధికారి పిల్లలకు ఉచిత విద్యను కార్పొరేట్ స్థాయిలో అందిస్తామని సీఎం వరాల జల్లు కురిపించారు. రాష్ట్రంలో సుమారు 94 వేల మంది పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్నారని, వారి కృషి ఉత్తమ విధులతోనే రాష్ట్రం శాంతిభద్రతల పరిరక్షణలో ఎప్పుడూ ముందంజలో ఉందని సీఎం అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు రాష్ట్ర విపత్తు నిర్వహణ దళంను (ఎస్‌డీఆర్ఎఫ్) ప్రారం భించారు. ప్రజాపాలన విజయోత్స వాల్లో భాగంగా హెూంశాఖ వేడుకలను నిర్వహించింది. ఈ క్రమంలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో దాదాపు రెండు వేల మంది సిబ్బందితో ఎస్‌డీఆర్ఎఫ్‌ను ఏర్పాటు చేశారు. రాష్ట్ర విపత్తు దళానికి చెందిన బోట్స్‌ను కూడా సీఎం ప్రారంభించారు. భారీ అగ్నిప్రమాదాలు, భూకంపం, వరదలు వంటి విపత్తులు సంభవించినప్పుడు ఈ దళం అత్యవసర సహాయక చర్యలు చేపట్టనుంది. అగ్నిమాపక కేంద్రాలు ఇక నుంచి ఎస్‌డీఆర్ఎఫ్ స్టేషన్లుగా రూపాంతరం చెందనున్నాయి. జులై, ఆగస్ట్ నెలల్లో భారీ వర్షాలు కురవడంతో హైదరాబాద్, ఖమ్మం సహా పలు ప్రాంతాలు నీట మునిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి...



ఎన్‌డీఆర్ఎఫ్ తరహాలో సుశిక్షితులైన దళం అవసరమని భావించి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో ఎస్‌డీఆర్ఎఫ్ ను ఏర్పాటు చేయడంతో పాటు దీనిని ఆధునికీకరించేందుకు

రాష్ట్ర ప్రభుత్వం రూ.35.03 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో ఆధునాతన పరికరాలు, కొత్త అగ్నిమాపక వాహనాలను కొనుగోలు చేసి సిబ్బందికి ఎస్‌డీఆర్ఎఫ్ ప్రాథమిక కోర్సులో శిక్షణ ఇప్పించారు.

# వాహనాల క్రమబద్ధీకరణకు స్క్రాప్ పాలసీ

(మొదటి పేజి (తరువాయి)

బస్సులు డీజిల్ వాహనాలే. అందుకని డీజిల్ బస్సులను ఔటర్ రింగ్ రోడ్డు అవతలకు తరలించాలని నిర్ణయించింది. ఇక, మూడు వేల కొత్త ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేసి హైదరాబాద్‌లో తిప్పనున్నారు. ఇక, బస్సుల తర్వాత అత్యధికంగా రోడ్ల మీద నడిచే వాహనాల్లో ఆటోలు కూడా ప్రధానం. అందుకనే డీజిల్‌తో నడిచే ఆటోలను కూడా ఔటర్ రింగ్ రోడ్డు బయటకు తరలించాలని రింగ్ రోడ్డు లోపల తిరిగేందకు ఎలక్ట్రిక్ ఆటోలకు మాత్రమే పర్మిషన్ ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది. ఈ విషయాన్ని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి గురువారం జరిగిన రవాణా శాఖ ఉత్సవాల్లో ప్రకటించారు. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలి అందించాలంటే కాలుష్యరహిత నగరంగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేసుకొందామని సీఎం పిలుపునిచ్చారు. ప్రత్యేకంగా హైదరాబాద్ నగరాన్ని కాలుష్యం నుంచి కాపాడాలంటే ఎట్టి పరిస్థితుల్లో డీజిల్ వాహనాలు తిరగకూడదని చెప్పారు. డీజిల్ బస్సులను ఔటర్ రింగ్ రోడ్డు వరకే పరిమితం చేయాలని సూచించారు. అలాగే డీజిల్ ఆటోలను సైతం నగర శివారులకు తరలించాలని భావిస్తున్నట్లు తెలిపారు. అయితే, ఎలక్ట్రిక్ బస్సులు వాడాలనుకోవడం సరే, కానీ ఇప్పటికే మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు స్కీం తో ఆదాయ కోల్పోయిన ఆటోలకు ఇప్పుడు డీజిల్ ఆటోలకు సిటీలో తిరగనివ్వమని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే అది కచ్చితంగా షాకింగ్ న్యూస్ అంటున్నారు. అయితే దీనిపై ఇప్పుడు ఆటో యూనియన్ ఎలా స్పందిస్తాయో చూడాలి. హైదరాబాద్ మహానగరంలో దాదాపుగా ఆటోలన్ని ఎల్పీజీ తో నడుస్తూ ఉన్నాయి. అయితే హైదరాబాద్‌లో నడుస్తున్న డీజిల్ ఆటోల సంఖ్య ఎంత అనేది తేలితే ఈ నిర్ణయం వల్ల ఆటో యూనియన్ నుంచి వ్యతిరేకత ఎంత మేర వస్తుందనేది అంచనా వేయొచ్చు..! కాలుష్యాన్ని తగ్గించాలనుకోవడం మంచి ఆలోచన. డీజిల్ వాహనాలను ఔటర్ రింగ్ రోడ్డు లోపల తిరగవద్దనుకునే ఆలోచన మంచిదే..! కానీ దానివల్ల ఆటో వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు మాత్రం నగరంలో డీజిల్ ఆటోలు తిరగకూడదని నిర్ణయం వల్ల ఇబ్బంది పడటం తప్పని పరిస్థితిలో కనిపిస్తుంది..

# అంబేడ్కర్‌కు నివాళి అర్పిస్తే.. నిర్బంధామా.? : కేసీఆర్

హైదరాబాద్, డిసెంబర్ 6 తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టించిన అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించకుండా నిర్భంధిసా ్రా..? అని సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఇది దళితుల మీద కక్ష్యా..? మహనీయులు అంబేద్కర్ మీద వివక్షా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించేందుకు వెళ్తున్న పలువురు బీఆర్ఎస్ నేతలను కాంగ్రెస్ సర్కార్ గృహ నిర్బంధం చేసిన సంగతి తెలిసిందే. ఈ హౌజ్ అరెస్టులపై కేటీఆర్ఎస్ ఎక్స్ వేదికగా స్పందించారు. రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని తిరుగుతాడు. ఆ రాజ్యాంగం రచించిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని కేసీఆర్ గౌరవంగా తెలంగాణ నడిబొడ్డున హుస్సేన్ సాగర్ తీరాన సగౌరవంగా ప్రతిష్టించారు.

అదే రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన సీఎం రేవంత్ కనీసం మహనీయుడు అంబేద్కర్ జయంతి, వర్ధంతులకు కనీసం దండేసి, దండంపెట్టి స్మరించుకునే అవకాశం ఇవ్వడం లేదని రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో నిర్మించిన సచివాలయంలో, పోలీస్ కంట్రోల్ రూమ్‌లో సమీక్షలు చేస్తారు రేవంత్ రెడ్డి. కేసీఆర్ నిర్మించిన ఫ్లై ఓవర్లను, యాదాద్రి పవర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తూ.. కేసీఆర్ ప్రతిష్టించిన అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించకుండా నిర్భంధి స్తారా..? అని రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ధ్వజమెత్తారు. ఇది దళితుల మీద కక్ష్యా..? మహనీయులు అంబేద్కర్ మీద వివక్షనా..? అని కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. చివరకు జాగో తెలంగాణ జాగో అని కేటీఆర్ పేర్కొన్నారు.

## రాష్ట్రంలో చాలా అద్భుతంగా కాంగ్రెస్ పాలన

**ఓర్వలేక బీఆర్ఎస్ ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతుంది**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

హైదరాబాద్, డిసెంబర్ 6

డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు కానుంది. బీఆర్ఎస్ నేతల విమర్శలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన చాలా అద్భుతంగా కొనసాగుతోందని.. అది ఓర్వలేక బీఆర్ఎస్ ప్రభుత్వం ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేకుండా గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నా భిన్నం చేసిందని మండి పడ్డారు. ప్రజలపై భారం వేయకుండా ఆర్థిక శాఖను ముందుకు కొనసాగిస్తున్నాం అన్నారు. ప్రపంచ వాతావరణం వల్ల గ్రీన్ ఎనర్జీ పై తెలంగాణ ప్రభుత్వం దృష్టి పెట్టిందని.. త్వరలోనే కొత్త విద్యుత్ పాలసీ తీసుకురాబోతునాం అని భట్టి విక్రమార్క అన్నారు. గత ప్రభుత్వం విద్యుత్ శాఖలో తీసుకున్న



నిర్ణయాల వల్ల ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాం అని తీవ్రంగా మండిపడ్డారు. ఒక్క యాద్రాద్రి భద్రాద్రి పవర్ ప్లాంట్ల వద్ద గత ప్రభుత్వం నిర్ణయాల వల్ల ప్రతి ఏటా 170 కోట్లకు పైగా భారం పడిందన్నారు. కొంతమంది స్వార్థం వల్ల విద్యుత్ రంగంలో ఆర్థిక భారం పడుతుందని భట్టి అన్నారు.

# రేషన్ బియ్యం అక్రమ తరలింపుపై ఉక్కుపాదం

(మొదటి పేజి (తరువాయి)

నివేదిక ఆంధ్రప్రదేశ్‌లో ఉచితంగా సప్లై చేసే రేషన్ బియ్యం పక్కదారి పడుతోందని%"%కొందరు అక్రమార్కులు..అడ్డదారిలో దేశం నుంచే దాటిస్తున్నారని ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగానే గత నెల రోజుల నుంచి కాకినాడ పోర్టు ద్వారా అక్రమంగా ఆఫ్రికాతో పాటు మరికొన్ని దేశాలకు రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నట్లుగా గుర్తించింది. దీనిపై ఇప్పటికే పకడ్బంది ఏర్పాట్లు చేసింది. ఒక షిప్‌ను కూడా సీజ్ చేసింది. తాజాగా ఈ అక్రమ రేషన్ వ్యవహారాన్ని పూర్తిగా బయటపెట్టేందుకు ప్రభుత్వం ఉమామహేశ్వర్ ,అశోక్ వర్ధన్, బాలసుందరరావు , గోవింద రావు, రత్తయ్య అనే ఆరుగురు ఉన్నతాధికారులలో ప్రత్యేకంగా సిట్ ను ఏర్పాటు చేసింది. ఈ ఆరుగురిలో ఇద్దరు ఐపీఎస్ లు, నలుగురు డీఎస్పీలు ఉన్నారు. ఆరుగురు అధికారులలో ప్రత్యేక విచారణ బృందాన్ని నియమించింది ప్రభుత్వం. ఈ సిట్‌కు చీఫ్‌గా వినీత్ బ్రిజ్ లాల్‌ని నియమించింది. రేషన్ అక్రమాలతో పాటు విదేశాలు, ఆఫ్రికా కంట్రీస్‌కు తరలిస్తున్నట్లుగా నమోదైన ఎఫ్ఐఆర్‌లపై సిట్ రోజు విచారించనుంది. ప్రతి 15రోజులకు ఒకసారి దీనిపై కేసు పురోగతిపై ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది. అంతేకాదు ఈ రేషన్ అక్రమాలపై దోషులుగా తేలిన వ్యక్తులను అరెస్ట్ చేసే అధికారాన్ని కూడా సిట్ కు అప్పగించింది ప్రభుత్వం.

## మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ



వర్ధన్నపేట/డిసెంబర్06(జర్నలిస్ట్ వార్త):అనారోగ్యం కారణంగా బాధపడుతూ మృతి చెందిన మృతుడి కుటుంబాన్ని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, పట్టణ అధ్యక్షులు మైస సురేష్ లు పరామర్శించారు. శుక్రవారం వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని 10వ వార్డుకు కు చెందిన కొండేటి భాస్కర్ అనారోగ్యంతో గురువారం సాయంత్రం మృతి చెందారు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు మృతదేహాన్ని సందర్శించి భౌతిక కాయం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మున్సిపల్ 10వ వార్డు కౌన్సిలర్ తుమ్మల రవీందర్,నాయకులు సిలివేరు శ్రీధర్ యాదవ్,ఎండీ అన్వర్,పాలకుర్తి సారంగపాణి, కొండేటి బాలకృష్ణ,తుమ్మల రమేష్ బాబు,ఐత సుధాకర్,దుబ్బాక శివ కుమార్,తుమ్మల కుమారస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గర్భిణీ స్త్రీకి దంత సంరక్షణ అవసరం

**-వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామ్మూర్తి**



వర్ధన్నపేట/డిసెంబర్6(జర్నలిస్ట్ వార్త):ప్రతి నెల ప్రతి గర్భిణీ స్త్రీ కి నోటి సంరక్షణను తప్పనిసరి చేస్తూ వర్ధన్నపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో దంత సంరక్షణ ప్రతి గర్భిణీకి అనే కార్యక్రమాన్ని శుక్రవారం వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామ్మూర్తి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిగుళ్ళు,దంత సమస్యలు గర్భస్థ దశలో పిండం ఎదుగుదలను నిరోధించి తక్కువ బరువు,నెలలు నిండని ప్రసవాలు అయ్యే ప్రమాదం ఉందన్నారు.హార్మోన్ స్థాయిల హెచ్చుతగ్గుల వల్ల గర్భిణీ స్త్రీలలో దంత సమస్యలు తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉందన్నారు.ఆసుపత్రి దంత వైద్యులు డాక్టర్ అపర్ణ, డాక్టర్ భరత్ రెడ్డిలను సూపరింటెండెంట్ డాక్టర్ రామ్మూర్తి అభినందించారు.అనంతరం ఆసుపత్రి స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ పూర్ణిమ మాట్లాడుతూ గర్భస్థ దశలో నోటి, దంత సమస్యలను నివారించకుంటే పిండం ఎదుగుదలలో ఇంకా అనేక రుగ్మతలు వచ్చే అవకాశం ఉందని పరిశోధనలు చెబుతున్నాయని అన్నారు.వర్ధన్నపేట ఆసుపత్రిలోని డెంటల్ డిపార్ట్మెంట్ లో ప్రతి మూడు నెలలకు ఒకసారి కనీసం దంత వైద్య పరీక్షలు చేసుకునే విధంగా రోగులను ప్రోత్సాహిస్తున్నామని అన్నారు.ఈ సందర్భంగా దంత వైద్యులు డాక్టర్ అపర్ణ,డాక్టర్ భరత్ రెడ్డి, సూపరింటెండెంట్ డాక్టర్ రామ్మూర్తి,డాక్టర్ పూర్ణిమల చేతుల మీదుగా గర్భిణీ స్త్రీలకు మౌత్ వాష్ లు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో హెడ్ సిస్టర్ మిరియం, ఫ్లోరెన్స్,నర్సింగ్ సూపరింటెండెంట్,సిస్టర్స్,వైద్యులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



రాయపర్తి/డిసెంబర్ 6(జర్నలిస్ట్ వార్త)బీమండలంలోని ఊకల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, రాయపర్తి పిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామ్ చంద్రా రెడ్డి సతీమణి కుందూరు వెంకటమ్మ ఇటీవల గుండెపోటుతో మరణించగా శుక్రవారం మృతురాలి కుటుంబాన్ని బిఆర్ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షుడు చెవ్వ కాశినాథం, మండల పార్టీ నాయకులు కర్ర రవీందర్ రెడ్డి, కుందూరు యాదగిరి రెడ్డి, ఉపేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు తమకు తాము రక్షించుకునేందుకు మార్షల్ ఆర్ట్స్ ఉపయోగపడుతుంది.

**- రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయశాఖ మంత్రి కొండా సురేఖ**











వరంగల్ బ్యూరో, డిసెంబర్ 6,(జర్నలిస్ట్ వార్త): ప్రస్తుత సమాజంలో స్వీయ రక్షణ కోసం బాల బాలికలకు కరాటే విద్య అవసరమని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శుక్రవారం ఖిలా వరంగల్ లోని ఆరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో రాణీ లక్ష్మీబాయి ఆత్మరక్ష ప్రశిక్షన్ ద్వారా బాలికల కొరకు ఏర్పాటు చేసిన స్వీయ రక్షణ శిక్షణ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాతో కలిసి మంత్రి కొండ సురేఖ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చట్టాలు ఎన్నితెస్తున్న షీటీంలను నియమిస్తున్న బాలికలు, యువతులు, మహిళలపై దాడులు ఆగడం లేదని, ఇలాంటి పరిస్థితుల నుంచి బాలికలు తమకు తాము రక్షించేందుకు మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. బాలికలపై జరుగుతున్న ఆకృత్యాలు సభ్య సమాజాన్ని తలదించుకునేలా చేస్తున్నాయని, బాలికల్లో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు, విపత్కర పరిస్థితుల్లో రక్షించుకోవడానికి కరాటే శిక్షణ ఎంతగానో దోహదపడుతుందన్నారు. బాలికలకు విద్యార్థి దశ నుండే ఆత్మరక్షణ విద్యలు నేర్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలకు కరాటే శిక్షణ కల్పించుటకు జిల్లా కలెక్టర్ కార్యాచరణ రూపొందిస్తున్నారని మంత్రి తెలిపారు .ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ కు ధీటుగా నాణ్యమైన విద్య అందించేలా చర్యలు తీసుకుంటున్నామని, అందులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల దరి కి ఒకేచోట నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో 20 నుండి 25 ఎకరాల విశాలమైన స్థలంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఈ పాఠశాలను ఏర్పాటు చేయుటకు ఇటీవల శంఖుస్థాపన చేశామన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్కూల్ ప్రారంభం రోజునే రెండు జతల యూనిఫామ్, టెక్స్ట్ నోట్ బుక్ లను అందిస్తున్నామన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వం బాలిక విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, ప్రభుత్వం కావలసిన సౌకర్యాలు కల్పిస్తున్నదని మంత్రి తెలిపారు. బాలికలు ఇష్టపడి చదివి, భావి భారత పౌరులుగా ఎదగాలన్నారు. మహిళల ప్రాతినిథ్యం పెరుగుతున్న నేపథ్యంలో బాలికలను ఉన్నత విద్యలు చదివించాలని తల్లిదండ్రులను కోరారు. కౌమార దశలో ఉన్న బాలికలకు జీవిత నైపుణ్య విద్య, ఇతర ఆరోగ్య సమస్యల పరిష్కారానికి స్నేహక్లబ్ లు తోడ్పాటు అందింస్తాయని మంత్రి అన్నారు. తెలంగాణ ప్రజా పాలన ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న పాలన విజయవత్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ పోటీలలో గెలుపొందిన విజేతలకు మంత్రి కొండా సురేఖ, కలెక్టర్ డాక్టర్ సత్య శారదా చేతులమీదుగా బహుమతులు ప్రదానం చేసి, వారి ప్రసంగాలతో విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం నింపేలా ప్రోత్సహించారు. అంతకుముందు స్వీయ రక్షణ కోసం బాలికలు మార్షల్ ఆర్ట్స్ లోని పంచులు, కిక్ లను ఉపయోగించి, ప్రదర్శించిన తీరు ఆకట్టుకుంది. ఈ సందర్భంగా రాష్ట్ర, జాతీయ స్థాయిలలో కరాటే కాంపిటీషన్లో గెలుపొందిన వారికి మంత్రి కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, స్థానిక కార్పొరేటర్ ఉమా దామోదర్, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, డిఆర్డిఓ కౌసల్యాదేవి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఈగ మల్లేశం


వరంగల్ /డిసెంబర్06(జర్నలిస్ట్ వార్త):నూతన వధూవరులను కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం ఆశీర్వదించారు.శుక్రవారం జఫర్ ఘడ్ మండల మాజీ ఎంపీపీ కట్ట మనోజ్ రెడ్డి కుమార్తె రాధ-అవినాష్ ల వివాహం హనుమకొండ లోని వడ్డేపల్లి పీజీఆర్ గార్డెన్స్ లో జరిగింది.ఈ వేడుకకు కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి దీవించారు.అనంతరం వివాహ వేడుకకు హాజరైన పలువురు నేతలు మల్లేశంను మర్యాద పూర్వకంగా కలిశారు.



## అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి

**-మాస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మిద్దెపాక రవిందర్**

వర్ధన్నపేట/డిసెంబర్06(జర్నలిస్ట్ వార్త ):బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి అని మాదిగల ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మిద్దెపాక రవిందర్ అన్నారు.వర్ధన్నపేట మండల కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జన్ను రాములు అధ్యక్షతన ప్రజాసంఘాలను కలుపుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో ఎక్కడ లేని విధంగా భారత దేశంలో కులవ్యవస్థ ఉండడం వలన ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలకు మహిళలకు సమాన అవకాశాలు కల్పిస్తూ అత్యున్నతమైన భారత రాజ్యాంగాన్ని దేశ ప్రజలకు అందించిన మహానుభావుడు అని కొనియాడారు.తన పేరు చెప్పుకొని సంఘాలు నడిపేవారు,పాలకులు ప్రతి ఒక్కరూ ఆయన కోరుకున్న సమాజాన్ని నిర్మించే దిశగా ప్రయాణం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జన్ను నర్సయ్య,ఆర్ఎస్పి జిల్లా కార్యదర్శి వల్లందాసు కుమార్,మాస్ రాష్ట్ర కమిటీ సభ్యులు మారపెల్లి ఎల్లయ్య,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూల్ల కుమారస్వామి,టీ ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి మరుపట్ల అంజయ్య,సీనియర్ నాయకులు రిటైర్డ్ ఏంఈఓ హన్మకొండ సుధాకర్, ఎమ్మార్పీఎస్ కళాకారుడు బరిగల బాబు,జనగాం చంద్రమౌళి, అంబేద్కర్ సంఘం నాయకులు వివేకానంద, కొండేటి భాస్కర్,కాంగ్రెస్ నాయకులు చీటురి రాజు, జంగిలి భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



రాయపర్తి/డిసెంబర్ 6(జర్నలిస్ట్ వార్త):మండలంలోని సూర్య తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మునావత్ రవి కూతురు ప్రియ-అరుణ్ ల వివాహ వేడుకలో శుక్రవారం తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు జాటోత్ హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు బాన్సా నాయక్,మండల నాయకులు మాచర్ల ప్రభాకర్,రెంటాల గోవర్దన్ రెడ్డి, ఏసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, యాకూబ్ నాయక్,మంజ్యా నాయక్,కందుకూరి కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నాయకులు బైండవర్



రాయపర్తి/డిసెంబర్ 6(జర్నలిస్ట్ వార్త):హైదరాబాద్ లో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు,బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే ల అక్రమ అరెస్ట్ కు వ్యతిరేకంగా ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కు రాష్ట్ర పార్టీ పిలుపు ఇచ్చిన నేపథ్యంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులను నిరసన కార్యక్రమనికి వెళ్లకుండా ముందస్తుగా పోలీసులు పోలీస్ స్టేషన్ లో బైండోవర్ చేశారు.బైండోవర్ అయిన వారిలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మాజీ రైతు బందు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్,మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి,మండల పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు ఆశ్రఫ్ పాషా,చందు రామ్, ఉబ్బని సింహాద్రి, ఎండీ మన్నాను తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ పై సర్వే



తల్లాడ/డిసెంబర్ 06 (జర్నలిస్ట్ వార్త):
తెలంగాణ రైతు సంఘం జిల్లా రైతు సంఘం నాయకులు
సేలం సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం తల్లాడ మండలంలో పలుచోట్ల రుణమాఫీ పై సర్వే చేశారు. ఈ సందర్భంగా అనేక సమస్యలు రైతు సంఘం దృష్టికి వచ్చాయి ఈ సర్వేలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ పాల్గొని మాట్లాడారు రుణమాఫీ కానీ రైతులందరూ ముఖ్యమంత్రి కి పోస్ట్ కార్డు ద్వారా ఉత్తరం రాసి తెలియ చేయాలన్నారు. రుణమాఫీ పూర్తి చేయకుండానే సంబరాలు చేయటం విడ్డూరంగా ఉందని అన్నారు. మండలంలో చిన్న సన్నకారు రైతులు వేలాదిమంది రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారని, గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు పడుతున్న రైతాంగానికి రుణమాఫీ ఆశ నిరాశగా మిగిలిందని ధ్వజమేత్తరు. ఒక వరి రైతుకు బోనస్ ఇచ్చి మిగతా పంటలను వదిలేసారని అన్ని పంటలకు బోనస్ ప్రకటించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు కళ్యాణపు కృష్ణయ్య అయినాల రామలింగేశ్వరరావు కర్లకంటి శ్రీనివాసరావు దారెల్లి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుని విగ్రహానికి ఘన నివాళి



శాలిగౌరారం, డిసెంబర్ 6,(జర్నలిస్ట్ వార్త): డాక్టర్ బి.ఆర్. అంబ ేద్కర్ 68వ, వర్ధంతి కార్యక్రమానికి మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తీగల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం శాలిగౌరారం మండల ఎంపీడీవో జ్యోతిలక్ష్మి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాలిగౌరారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత, దళిత బలహీన వర్గాల అభివృద్ధికై పాటుపడిన మహానేత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అన్నారు. యావత్ బలహీన వర్గాలకు మార్గం చూపిన మార్గదర్శి అంబేద్కర్ అంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ గాదరి సుందరయ్య, ఎంఈఓ మామిడి సైదులు, మాల మహానాడు మండల నాయకులు ఉబ్బని వెంకన్న, యల్లమళ్ల సైదులు, కెవిపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి దాసరి దేవ చిత్రం, సిపిఎం సీనియర్ నాయకులు సిరిపంగి రాములు, చిలుక నరసింహ, గండమల్ల నగేష్, పీరానాయకం రమేష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ సందర్శించనున్న మంత్రులు

- హాజరుకానున్న ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, మంత్రి కొండా సురేఖ
- నిర్మాణంలో భూమి కోల్పోయిన రైతులకు లక్కీ డ్రా
- తగిన ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



వరంగల్ బ్యూరో, డిసెంబర్ 6,(జర్నలిస్ట్ వార్త): కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ పైలాన్ ఆవరణలో శనివారం పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, జిల్లా మంత్రి కొండ సురేఖ జిల్లా పర్యటన సందర్భంగా ఏర్పాట్లపై శుక్రవారం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్య శారదా మాట్లాడుతూ కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ పైలాన్ ప్రాంగణంలోని కైటెక్స్, గణేష్ ఏకోటె యంగ్ వన్ కంపెనీలను పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దుల శ్రీధర్ బాబు సందర్శించనున్నందున జిల్లా అధికారులకు కార్యచరణ ప్రణాళిక, రూట్ మ్యాప్, పకడ్బందీ ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ బాధ్యతలు అప్పగించారు. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ సందర్శన అనంతరం కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు నిర్మాణంలో భూమి కోల్పోయిన 863 మంది రైతులకు లక్కీ డ్రా ద్వారా ప్లాట్ నెంబర్స్ అలాట్ చేయడం జరుగువుందన్నారు. అందుకు తగిన ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం సంక్షేమ శాఖ అభివృద్ధి పనుల పై సమీక్షించారు.మధ్యాహ్న భోజనం పథకం, సంక్షేమ హాస్టల్స్ లో హీట్ వాటర్ ఏర్పాటు, ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూడాలనే అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ జి.సంధ్య రాణి, డిఆర్ఓ విజయలక్ష్మి, వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి ఉమారాణి, జడ్పి సీఈవో రాం రెడ్డి, డిఏఓ అనురాధ, డిఆర్డిఓ కౌసల్యాదేవి, టిజిఐఐసి జోనల్ మేనేజర్ స్వామి, జిఎం ఇండస్ట్రీస్ సాల్మన్ రాజ్, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నగర సమగ్రాభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి

- రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ
- కోటి 23 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- స్థలాన్ని దానమిచ్చిన వారికి మంత్రి అభినందనలు



వరంగల్ బ్యూరో, డిసెంబర్ 6,(జర్నలిస్ట్ వార్త): రాష్ట్ర 2వ, రాజధానిగా వరంగల్ నగర సమగ్రాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృత నిశ్చయంతో కృషి చేస్తున్నారని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ పేర్కొన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 38వ, డివిజన్ పడమర కోటలో జిడబ్ల్యుఎంసి ఆధ్వర్యంలో కోటి 23 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టే అభివృద్ధి పనులకు శుక్రవారం నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేలతో కలసి రాష్ట్ర మంత్రి కొండా సురేఖ శంకుస్థాపనలు చేశారు. పడమర కోటలోని 38వ, డివిజన్ లో మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో మున్సిపల్ సాధారణ నిధులు50 లక్షల వ్యయంతో నిర్మించే మహిళా కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు నిర్మాణానికి, 23 లక్షల రూపాయల వ్యయంతో మహిళల కమ్యూనిటీ హాల్ మిగిలిన పనులకు, లక్షల రూపాయల వ్యయంతో పడమర మధ్య కోటలో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి, 20 లక్షల వ్యయంతో ఖిలా వరంగల్ లో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వరంగల్ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి నగర సమగ్ర అభివృద్ధికి 6 వేల కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారని మంత్రి గుర్తు చేశారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఈ డివిజన్ కు రోడ్లు డ్రైన్లు నిర్మించామన్నారు. 38వ, డివిజన్ అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరుకు కృషి చేస్తామని మంత్రి అన్నారు. ఈ కమ్యూనిటీ హాల్ ను కుల మతాలకు అతీతంగా అందరూ ఐక్యంగా ఉంటూ శుభకార్యాలకు ఉపయోగించుకోవాలని తెలిపారు. అవసరం మేరకు మహిళా సమైక్య సభ్యుల సహాయ సహకారాలు అందించేలా చూడాలని మున్సిపల్ కమిషనర్ కు మంత్రి సూచించారు. కమ్యూనిటీ హాల్ కు స్థలాన్ని దానం చేసిన కుటుంబ సభ్యులను అభినందించిన మంత్రి వారి సూచనల మేరకు కమ్యూనిటీ హాల్ కు వారి కుటుంబసభ్యుల సూచన మేరకు పేరు నిర్ణయించాలని అధికారులకు సూచించారు.
నగర మేయర్ గుండు సుధారాణి.
రెండు నెలల క్రితం మంత్రి ఈ ప్రాంతంలో పర్యటించిన తరుణంలో ఇచ్చిన హామీ మేరకు సుమారు 75 లక్షల నిధులు మంజూరు చేశారని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు ఈ కమ్యూనిటీ హాల్ ఎంతో ఉపయుక్తమన్నారు. అన్ని వర్గాలు కులాల వారికి అందుబాటులో ఉండేలా చూడాలని హాల్ నిర్మాణానికి ఉచితంగా స్థలాన్ని అందజేసిన దాతల కుటుంబసభ్యుల దాతృత్వాన్ని మేయర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ బైరబోయిన ఉమ దామోదర్ యాదవ్, బల్దియా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, కమ్యూనిటీ హాల్ స్థల దాత గద్దల రమేష్, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

టెస్కాబ్ చైర్మన్ మార్నేనిని కలిసిన దిలీప్ రాజ్

హన్మకొండ/డిసెంబర్06(జర్నలిస్ట్ వార్త):టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవిందర్ రావును వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ కలిశారు.నూతనంగా జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా కేఆర్ దిలీప్ శుక్రవారం హన్మకొండలోని డీసీసీ బ్యాంకు ప్రధాన కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవిందర్ రావు ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా దిలీప్ రాజ్ ను చైర్మన్ రవిందర్ రావు శాలువా కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కర్ర హరీష్ రెడ్డి,బొమ్మినేని రాకేష్ రెడ్డి,వర్ధన్నపేట నియోజకవర్గ యూత్ అద్యక్షులు ఆవుల పవన్ కల్యాణ్,ఐనవోలు,వర్ధన్నపేట మండలాల యూత్ కాంగ్రెస్ అద్యక్షులు కత్తి సుధీర్,పత్రి బాను ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్



తల్లాడ/డిసెంబర్ 06( జర్నలిస్ట్ వార్త):
తల్లాడ మండలం రైతు వేదిక లో శుక్రవారం తల్లాడ మండలం కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పంపిని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటికి వరంగా కల్యాణ లక్ష్మి పథకం నిలుస్తుందాన్నారు. మండలంలో మొత్తం 100 మంది లబ్ధిదారులకు కోటి పదకొండు వేల అరువందలు రూపాయలు విలువ గల చెక్కులు అందించమన్నారు. బిల్లుపాడు గ్రామంలో 14 మంది లబ్ధిదారులకు జక్కంపూడి కిషోర్ చేతులమీడిగా చెక్కులను,కొలిపాక మౌనిక, చింతల పద్మ, చింతల ఉష, షేక్ షామినా బేగం, స్వాతి ఇనుప నూరి ప్రవ లి క, రోజా, వేమ ఉష, నీలుమ, బిల్లుపాడు గ్రామ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , బ్లాక్ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి , జక్కంపూడి కిషోర్, ఎర్రి కృష్ణ రావు,రాయల రాము కిరణ్ కుమార్, దుండేటి వీరారెడ్డి,రామ అప్పారావు, తూము వీరభద్రరావు, గణేశుల రవి, మారేళ్ళ మల్లికార్జునరావు, తాళ్ల జోసెఫ్ నాగులు మేర దగ్గుల హరీష్ ,ప్రసాదు , సుదర్శన్, నారపోగు ప్రసాద్, రమేష్ శ్రీనివాసరావు ,,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కళ్యాణి లక్ష్మి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.